
# బౌరయ్య కాలుకాలిన పిల్లిలా తిరుగుతున్నాడు.



**నాల్గవ సారి రాజమ్మ ఇల్లు తలుపు తట్టాడు. ముసల్ది తలుపు తెరుస్తూ "వెంకటాని పెల్లికెల్లి రాజమ్మింకా, రాలే" అంటూ దబాల్న తలుపు మూసింది. ఈ ముసల్దాని కెంత పొగరు? అనుకున్నాడు బౌరయ్య. పేష్కారు సాబు రావడం, రాజమ్మ లేక పోవడం ఎటూ తోచలేదతనికి!**

"ఏం బౌరయ్యన్న, యాడికో పోతుండవు" అన్న రామస్వామి పిలుపు వింటూనే ఈ లోకంలో పడ్డాడు బౌరయ్య.

"ఇంత పనుండి పోతున్న" అంటూ కొంచెం దూరం వెళ్ళిన తర్వాత ఏదో గుర్తొచ్చినట్లుగా రామస్వామిని కేకేసి ఆగమన్నాడు. "సావుకారి నీ పొలం చెక్క ఇచ్చెనా" అడిగాడు బౌరయ్య.

"ప్రపంచముల నీతి యాడుంది? సూడన్న, రెండేండ్ల కిందనేగద మూడు నూర్లు అప్పు తీస్కున్నది, అప్పుడే ఆరు నూర్లయిన వంట, చిన్నోన్ని దొర దగ్గర జీతం పెడితే అయిదు నూర్లకంటే ఎక్కువియ్య నన్నడు. ఆ అయిదునూర్లిచ్చి పొలంచెక్క ఇడ్పిచ్చుకుంద మనుకుంటే, ఆరునూర్లకంటే ఒక్క బొట్టు చిల్లతక్కువిచ్చినా పొలం ఇడిసిపెట్టడంట సావుకారి. ఈ ఏడెట్ల బతకాలో ఏమో" రుమాలు దులపరించి భుజంమీద వేసుకున్నాడు రామస్వామి. బౌరయ్యకు ఒక్కసారిగా అక్కమ్మ గుర్తు వచ్చింది. ఇవాళ పని దక్కుతుంది లెమ్మనుకుని సంతోషంగా చుట్టముట్టిచ్చుకున్నాడు. "చాయ తాగుదాం రావే" అంటూ రామస్వామిని నరసయ్య హోటల్ వైపు గుంజుకెళ్ళి రెండు సింగల్ చాయలకు ఆర్డరిచ్చాడు. చాయ తాగుతూ ఎలా అడగాలి అని ఆలోచిస్తున్నాడు.

చాయ తాగడం అయిపోగానే "ఇంక నే పోతనే" లేచి నిల్చున్నాడు రామస్వామి.

"అప్పుడేపోయి ఏం చేస్తవు, రచ్చకట్ట కాడిక్కి పోదందా, జర్ర మాట్లాడేదుంది నీతోటి." అంటూ ఇరవయి పయిసలిచ్చి బయటపడ్డాడు బౌరయ్య.

రచ్చకట్ట దగ్గర కూర్చుని ఊరు విషయాలు మాట్లాడుకున్నారు. కాని. బౌరయ్య అడగాలనుకున్న విషయం గొంతులోనే ఉండిపోయింది. ఎలా అడగాలి? అన్నది మనసులోనే రెండు మూడు సార్లు రిహర్సల్ చేసుకున్నాడు.

"అవునుగాని గాయింత పొలంచెక్క ఇడిపించుకోపోతే మరెట్ల బ్రతుకుతార్రా, నీవా ఒకరి కింద పనిచేయనోడవు. చిన్నోడి పనితోటి అయిదుగురి పొట్టలు ఎట్లనిండుతయి" బౌరయ్య ఇంకా ఏదో మాట్లాడబోయాడు. "దొర కాళ్ళ మీద

# పచ్చనోటు

'విశ్వనాథ'

పడి, నూర్రూపాయలు తెస్త" అన్న రామస్వామి మాటలకు బౌరయ్య పకున నవ్వి "నీకు తెలియనట్లు మాట్లాడతావేంరా, దొర మాటంటే, మాటే ఒక్క పైసా కూడా పైనియ్యడు.

"ఇయ్యకపోతే ఏం చేత్తాం, మా బతుకులింతే" నీరసంగా అన్నాడు రామస్వామి.

"రామస్వామి ఒక మాట చెబుత, ఏమనుకోవుగంద."


"నా ముందల దాపరికమేందీ.ఇయ్యాల్ల కొత్తగా మాట్లాడుతుండావు" ఆశ్చర్యంగా చూశాడు బౌరయ్య వైపు.

ఇంత ధైర్యంచేసి. కొనవరకు లాక్కొచ్చినా, అడగాలనుకున్నది గొంతులోనే ఆగిపోవడం చూసి "చుక్కేసుకొచ్చినా బాగుండేది" అనుకున్నాడు. "ఏందీ, చెప్త అన్నది అప్పుడే మర్చిపోయినవు" రామస్వామి గుర్తుచేశాడు.

"నీకు నూర్రూపాయలు దొరికేటట్లు చేస్తరా" గొంతు పెగల్చుకొని ఎలాగో అనగల్గాడా మాట.

"నీవు నాతోటి పరాశ్కమాడుతుండావే, నూరు రూపాయలు యాడ దొరుకుతాయి" నాలిక చప్పరించాడు రామస్వామి.

గుండె వేగంగా కొట్టుకుంటున్నా తను అడగాలనుకున్నది తప్పకుండా అడిగేయాలనుకున్నాడు "అక్కమ్మ లేదు...."తర్వాత గొంతు పెగల్లేదు, అక్కమ్మను తను భుజం మీదేసుకుని ఆడించింది గుర్తు వచ్చింది.



"దానికే మయిందిరా, యాడ నన్న మనువు సూసినావా సూస్తే సెప్పు, దాని పెండ్లి చేస్తే ఇక సచ్చినా పర్వాలేదు"

"నేను నూర్రూపాయల ఇసయం చెబుతుంటే, నీవు పెండ్లి కాడికొయినవు."

"ఔనురా, నేను మర్చిపోయిన, ఎట్ల చేద్దం చెప్పు,"

బౌరయ్య రామస్వామి ముఖంవైపు ఒకసారి తేటగాచూసి తల ప్రక్కకు తిప్పి "ఇయ్యాల పేష్కారుసాబు వచ్చిండు నీకు తెల్సుగద, రాజమ్మ ఊర్లోలేదు...." చెప్పాలన్నది పూర్తిగా చెప్పేసిన అనుకుని గుండెనిండా గాలి పీల్చుకున్నాడు.

బౌరయ్య సూటిగా చెప్పకున్నా రామస్వామికి అర్థమయింది. ఉంకొకరు ఈ మాట అంటే ఏం చేసి ఉండేవాడో తెలియదు కాని, అక్కమ్మకు తండ్రి తర్వాత తండ్రంతోడు ఈ మాట అనడంతో ఏం మాట్లాడలేకపోయాడు.

అతని ఆలోచన్ను తెంపుతూ "బాగా రేతిరయ్యింది. ఏదో ఓమాట చెప్పేయి" రామస్వామి ఏం మాట్లాడకపోవడంతో కొంచెం ధైర్యం వచ్చింది బౌరయ్యకు.

రామస్వామి లేచి నిలబడ్డాడు. బౌరయ్యతో ఏం మాట్లాడకుండానే ఇంటి వైపు నడక సాగించాడు. బౌరయ్యకు చిన్నప్పటినుంచి రామస్వామి మనసు తెలుసు. అందుకని అతని మూగతనంలో అంతరార్థం గ్రహించి అతని వెనకాతే దారి తీశాడు.

*  *  *

"ఏ వూరు కాలింది బౌరయ్య మావా, మా యింటికొస్తుండవు" అంది అక్కమ్మ తండ్రి వెనకాలే బౌరయ్య రావడం చూసి.

"అక్కా, నిన్నెందుకో అత్తమ్మ పిలుస్తుందంట సూడు" అన్నాడు రామస్వామి ఎటో చూస్తూ.

"గింత రాతిరి నాతో ఏం పనుంది మావా, అత్తమ్మకు" ఆశ్చర్యపోయింది అక్కమ్మ.

"తొందరపో ఎహే, ఎదురు మాట్లాడ నేర్చినవు" కోపం వస్తే తండ్రి ఆ విధంగా మాట్లాడడ మామూలే. "అట్లానే అయ్యా, ఇయ్యాల బువ్వ చేసిన చూడు, వంకాయ వేసిన నంజుకొని తిను," అంటూ బౌరయ్య వెంట బయలుదేరింది. రామస్వామి తడి కళ్ళు తుడుచుకున్నాడు.

పేష్కారు దగ్గరకు వచ్చేవరకు ఏం మాట్లాడలేదు బౌరయ్య, "దొరా" అని తలుపు తట్టగానే బయటకు వచ్చాడు పేష్కారు. "తెచ్చిన దొరా" రానినవ్వు మొఖానికి పులుముకొని చేతులు నలుపుకున్నాడు. అతను ఒక సారి అక్కమ్మ వైపు చూసి షర్ట్ జేబు లోంచి డబ్బుతీసి బౌరయ్యకిచ్చాడు. ఏం జరుగుతుందో అక్కమ్మకేమాత్రం అర్థం కాలేదు. అక్కమ్మకు ఎలా చెప్పాలో బౌరయ్యకు అర్థం కాలేదు. "గీ రాతిరికి ఈన్నేఉండి, దొర ఏ పని చెబితే ఆ పని చెయ్యి"




తన కిరాణా కొట్టుముందుకుప కాలువ విప రీతంగా పెద్దదైపోతుందని ఒక షాహుకారు మున్సిపాల్టీవారికి అర్జీపెట్టాడు. మున్సిపాల్టి వాళ్ళు నిర్లక్ష్యం చేసేసరికి, ఆ మురికి కాలువ మధ్య ఒక రాట పాతి దానికొక బోర్డుకట్టాడు.

ఆ బోర్డు మీద "చేపలు పట్టరాదు" అని ఉంది.

బోర్డుకట్టిన రెండు గంటలకల్లా మున్సిపాల్టి పనివాళ్ళు వచ్చి పూర్తిగా మురికి కాలువను శుభ్రం చేసిపోయారు.

*

తొమ్మిది మంది పిల్లలుగల ఇల్లాలు చుట్టం చూపుగా వచ్చిన ఒకావిడతో తమ కష్టాలు చెప్పుకొంటూ ఏటేటా ఈ కాన్పులు, పిల్లలతో వేగలేకుండా ఉన్నాను. విసుగు పుడుతోంది" అంది.

రెండో ఆవిడ నవ్వుతూ. "పోనీ. కనడం ఇక ఆపివేయరాదమ్మా" అంది.

"అలాగే అనుకుంటాను నేనూ. కాని ఎప్పటికప్పుడు కడసారివాడిని అతి గారాబం చేస్తే వాడేంపాడైపోతాడో అని భయం" అని ఇల్లాలు సమాధానం ఇచ్చింది.

*

ఒకసారి ఫ్రెంచి శాసనసభలో ఏదో విషయంమీద అతితీవ్రమూ, అతిదీర్ఘమూ అయిన చర్చ జరిగింది. ఒక శాసన సభ్యుడు చర్చ ప్రారంభసమయంలో నిద్రపోయి చర్చఅంతమయ్యేసరికి లేచాడు. శాసన సభ అధ్యక్షుడు అతనితో "నువ్వు ఈలోగా రెండు సార్లు ప్రధానమంత్రివి అయ్యావు" అని చెప్పాడు.

*

ఫ్రెంచి రాజకీయ నాయకుడు ఒకాయన హడావుడిగా ఒక టాక్సీఎక్కి "ప్రధానమంత్రి ఇసకు పద" అన్నాడు అక్కడదిగి "కొంచెం సేపు ఆపు" అన్నాడు టాక్సీవాలాతో. "కుదరదండీ. త్వరగా వెళ్ళిపోవాలి" అన్నాడు టాక్సీవాలా.

"నేనెవరినో తెలుసా? కొత్తప్రధానిని"

"ఓహో! అలాగాండి. అయితే చప్పునే దక్కావచ్చేస్తారు సరే ఉంటా వెళ్ళిరండి" అన్నాడు టాక్సీవాలా ధైర్యంగా.

— బద్దిగం అరుణశ్రీ పాండురంగారెడ్డి
విశ్వనాధపురం

గిరుక్కున వెనక్కి తిరిగి ఉరికినట్లే నడుచుకుంటూ వెళ్ళిపోయాడు బౌరయ్య.

"నీ పేరు అక్కమ్మా. బావుంది" అన్నాడు అక్కమ్మ వైపు తదేకంగా చూస్తూ. వయసు తెచ్చిన వంపులతో సౌష్ఠవంగా ఉంది అక్కమ్మ, దొరచూపు లేమిటో అర్థం కాలేదు అక్కమ్మకు. కిటికీలోంచి వేగంగా వీచిన గాలికి బుడ్డి దీపానికి ఉన్న దోస గింజంత జ్వాల రెప రెపలాడుతూ ఆరిపోయింది.

మొదట దొర ఆక్రమించుకున్నప్పుడు ఆకులా అల్లాడిపోయినా, శరీరానికి ఏదో హాయిలా అనిపించి తీగలా అల్లుకుపోయింది.

శోభనంనాడు భార్య దగ్గర తప్ప అంత సుఖాన్నెప్పుడూ చవి చూడలేదతను పేష్కారు ఆనందం కలిగితే పట్టజాలడు. జేబులోంచి నోటు తీసి "ఇంద. తీసికో" పెళపెళ లాడుతున్న నోటు అక్కమ్మ చేతిలో ఉంచి "ఈ నోటు కూడా నీ శరీరంలా పెళపెళ లాడుతుంది" అని నవ్వాడు. ఆ మాట అర్థం కాలేదు అక్కమ్మకు. చేతిలో ఉన్న నోటు వైపుచూసి "ఎంత నోటిది" అంది.

"వంద" అన్నాడు నవ్వుతూ.

"అంటే" అంది అర్థం కానట్లు ముఖం పెట్టి.

ఆమె అమాయకత్వానికి బిగ్గరగా నవ్వి "వందంటే తెలియదా పిచ్చిదానా, పచ్చ నోటు" అన్నాడు.

"పచ నోటా" అంటూ నడుముదగ్గర చీర మడతల్లో దోపుకుంది నోటును. ఇంటికి వస్తూనే పచ్చనోటును పెట్టెలో చీర మడతల మధ్య దాచిపెట్టింది.

ఆరు వందలు ఇచ్చి షావుకారు దగ్గర పొలం చెక్క ఇడిపించుకున్నాడు రామస్వామి.

* * *

సంవత్సరంలో రెండు కార్లు వడ్లు పండించి వెయ్యి రూపాయలు లాభం సంపాదించాడు రామస్వామి. అక్కమ ఎదమీద కుంపటిలా అన్పించిందతనికి. బౌరయ్య అన్నకొడుకు ఉగాదికి పట్నం నుంచి ఇంటికి వచ్చాడు. అతన్ని మొదట చూసినప్పుడే అనుకున్నాడు అక్కమ్మను వీడికిచ్చి పెండ్లి చేస్తే బావుండునని. మనసులో ఉన్న మాట బౌరయ్య ముందల అనేశాడు. "వాడు పట్నంలో ఉన్నాడన్న మాటేకాని ఏం సంపాదిస్తున్నాడ్రా, రిచ్చా తొక్కుతున్నాడు, వచ్చిన పైసలు వాని కొక్కనికే సరిపోవంట. పెండ్లానికి ఏం పెడతాడ్రా" అన్నాడు బౌరయ్య.

రామస్వామి ఏం మాట్లాడలేదు. బౌరయ్యకు తను చేసిన పాపం గుర్తువచ్చింది. ఈ పెండ్లి నిశ్చయం చేస్తే తన పాపం కొంచెమైనా పరిహారం అవుతది అనుకుని "మా అన్నతోటి చెప్పి ఒప్పిస్తలే" అన్నాడు.

బౌరయ్య అన్న ఈ పెండ్లికి ఒప్పేసుకున్నాడు. వెంకటయ్య ఎగిరి గంతేశాడు అక్కమ్మతోటి పెండ్లి అంటూనే.

పెండ్లి అయిపోయింది. అక్కమ్మ వెంకటయ్య వెంట పట్నం వచ్చేసింది. అక్కమ పచ నోటు స్థానం పెండ్లికి తెచ్చిన పెద్ద చీర మడతల్లోకి వచ్చింది. పచ్చనోటు 'పెళ పెళ' కొంచెం తగ్గింది, అక్కమ్మ శరీరం పెళ పెళ తగ్గినట్లుగా.

అక్కమ్మ రోజూ, దిన చర్యలో ఒక గంట పచ్చనోటు ఆక్రమించుకుంది. చీర మడతల్లోంచి ఆ పచ్చనోటు తీయడం, తనివితీరా దాన్ని చూడడం, అక్కమ్మకు చిన్నప్పుడు నేర్చుకున్న ఓనమాలు, మొదటి ఎక్కం తప్ప మరేం రాదు. ఒకటి సున్న, సున్న నూరు అని తెలుసుకుంది కొన్నాళ్ళకి, తనకి వచ్చిన అక్షర జ్ఞానంతో నోటుపైన తెలుగులో వ్రాసిఉన్న "నూరు రూపాయల నోటు" అన్న పదాలను చదవ గలిగింది.

పెండ్లయిన సంవత్సరంలోనే కాన్పయింది అక్కమ్మకు. ఆరు నెలలు నిండినప్పుడే అక్కమ్మని తల్లిగారింటికి తోలించాడు వెంకటయ్య. కాన్పు చాలా కష్టమయింది. పట్నంవచ్చిన తర్వాత డాకర్ దగ్గరకు తీసుకెళ్ళాడు. రెండవ సారి కాన్పయితే అక్కమ్మ బ్రతకదని చెప్పాడు డాక్టర్. తండ్రి ఇంకొక దాన్ని తెచ్చి పెండ్లి చేస్తానంటే వెంకటయ్య ఒప్పుకోలేదు.

అక్కమ్మ వళ్ళు సడలిపోయింది. పచ్చనోటు కూడా సడలిపోయింది. ఇప్పుడు అక్కమ్మ నోటును నాజూగ్గా పట్టుకొని చూస్తుంది. పట్నంలో ఇంగ్లీషు బోర్డులు చూడడం వల్ల. నోటులో ఇంగ్లీషు వ్రాసిఉన్నది గుర్తు పడుతుంది. (గుర్తు పడుతుందంటే చదువుతుందని కాదు, ఇంగ్లీషు అక్షరాలని చెప్పగల్గుతుంది.)

కొడుకును బడిలో చేర్పించాడు వెంకటయ్య. కొడుకు ఆడుకోవడానికి వెళ్ళినప్పుడు పలకమీద వంద రూపాయల నోటు బొమ్మ గీసింది. తెలుగు, ఇంగ్లీష్ అక్షరాలు ఎలాగో తంటాలుపడి వ్రాసింది కాని, కన్నడం, తమిళం వ్రాయడానికి చేయి తిరగలేదు. రిక్షా గంట చప్పుడవుతూనే తొందరగా పచ్చనోటు పెట్టెలో దాచి పెట్టింది.

"ఏందే, వందరూపాయలనోటు బొమ్మ

గిసినవు, నీవెప్పుడన్నా చూసినవేంటి" అన్నాడు వెంకటయ్య పలకమీది బొమ్మ చూస్తూనే—

"ఏం లేదు, నాగడు పలకమీద రూపాయి బొమ్మ దించమంటే దించుతున్నా" అబద్ధమాడింది.


"నూరు రూపాయల నోటు కండ్ల చూసేట్లుగా మన బతుకులు ఎప్పుడు మారుతాయోనే, ఇన్నేండ్లు తొక్కుతున్నా సొంత రిక్షా కొనుక్కోలేదు, ఏం రిక్షా బతుకులో ఏమో, ఇంటికాడ వ్యవసాయం చేసుకున్నా మంచిగుండు, ఏదోలే గింత కూడు పడేదే" అన్నాడు వెంకటయ్య. గడిచిపోయినదాన్ని గుర్తు చేసుకోడం కంటే, ముందు జీవితం కలలే బాగుంటయి అనుకున్నాడు.

ఒకసారి వెంకటయ్య తొక్కే రిక్షా పయ్య ఒంగిపోయింది. తాకించిన స్కూటరతను ఆపకుండా వెళ్ళిపోయాడు. ఇరవయి అయిదు రూపాయలిస్తేగాని మర్రోజు రిక్షా ఇవ్వనన్నాడు ఓనరు. ఆ రోజు సంపాదించిన ఎనిమిది రూపాయలు కట్టి, పదిమంది దగ్గర అప్పుచేసి మిగతా డబ్బుకూడా తీర్చేశాడు. నూకలకు మాత్రం డబ్బు మిగల్లేదు. ఆ రోజు ఇంట్లో పస్తే అయింది. నాగడు "అమ్మా, బువ్వ" అంటే రెండు రోజులక్రింద కొంగులో కట్టుకున్న పదిపైసల బిళ్ళ ఇచ్చింది. "బెల్లం పట్టీలు కొనుక్కుంటానే" అంటూ తుర్రున పారిపోయాడు.

వెంకటయ్య బయట బన్ తిని, చాయ తాగి వచ్చాడు కాని, అక్కమ్మను పస్తు ఉంచినందుకు కళ్ళలో నీళ్ళు తిరిగాయి, "ఛీ, ఎదవ బతుకులు" అనుకున్నాడు. నూర్రూపాల నోటు తీసి మొగనికి ఇవ్వాలన్న ఆలోచన కలగలేదు అక్కమ్మకు. వేరే వాళ్ళకు నూర్రూపాయలు ఇవ్వాలన్నది కలలో కూడా ఊహించదు అక్కమ్మ. ఒకసారి నూర్రూపాయల నోటు ఎవరో దొంగలు ఎత్తుకుపోయారని కలలో వస్తే, అప్పటికప్పుడే లేచి నూర్రూపాయల నోటు పెట్టెలో భద్రంగా వున్నది చూసిన తర్వాత కాని, ఆమె మనసు కుదుటపడలేదు.

పచ్చనోటు పూర్తిగా మెతబడిపోయింది, ఏమాత్రం అజాగ్రత్తగా తీసినా చినిగిపోతుంది. అక్కమ్మ తల వెంట్రుకలు తెల్లబడ్డాయి. నాగడు పెరిగి పెద్దవాడయ్యాడు, హమాలీ పనిచేసి రోజు అయిదారు రూపాయలు కండ్ల చూస్తున్నారు.

వెంకటయ్యకు అక్కమ్మ పచ్చనోటు




## శ్రీ రామకృష్ణ విజ్ఞాన పదావళి (రిజిష్టర్డు)

అన్నవరపులంక (పోస్టు) అనంతవరము-522301, తెనాలి (తాలూకా) గుంటూరు (జిల్లా) ఎ.పి.

స్పెషల్ పజిల్ నెం. 4. రు. **16,000** లు గెలుపొందండి.

ముగింపు : 17-4-76 శ్రీ సొల్యూషన్ : 24-4-76 జ్యోతి డైలీలో.

1 కూపను రు. 1-00; 5 కూపన్లు రు. 3-00లు; 10 కూపన్లు రు. 5-00; 100 కూపన్లు రు. 50-00లు. 14-4-76 లోపు ముందుగా అందిన ఎక్కువ కూపన్లకు రు. 500లు; రు. 200లు; రు. 100లు; రు. 40లు; రు. 20లు; కన్సొలేషన్ (రైటు కాకపోయినా) బహుమతులు పంచబడును.

ఆల్ కరెక్టుకు రు. 15,000 లు బహుమతి ఇవ్వబడును.

38 నమూనా

| | | | |
|---|---|---|---|
| 7 | 13 | 6 | 15 |
| 12 | శ్రీ | | 7 |
| 8 | | | 11 |
| 14 | 9 | 10 | 5 |


నిబంధనలు : 1) 7 నుంచి 18 వరకుగల అంకెలు నాలుగు మూలలు ఎటు కూడినా 50 రావలయును. 2) తెల్లకాగితముపై ఒకరు ఎన్ని (వందలు వేలు) కూపన్లు అయినా వ్రాసి పంపవచ్చును. 3) తమ కూపన్లతో మనియార్డరు కట్టిన M. O. రశీదు పంపవలయును. M. O. రశీదు లేనివి, ముగింపు తరువాత వచ్చు కూపన్లు చెల్లవు. 4) రిజిష్ట్రారుతో సీలు చేయబడిన కీసొల్యూషన్‌లోని ప్రతి గడిలోనికి సరిపోని అంకె ఒక తప్పుగా లెక్కించబడును. 5) ఒకరి కంటె ఎక్కువమంది విజేతలున్న బహుమతి సొమ్ము సమముగా పంచబడును 6) తమ కూపన్లతో తమ అడ్రసు వ్రాసిన 25 పైసల కవరు పంపిన వారికి నెం. 4 విజేతల లిస్టు పంపబడును.

కూపను

| | | |
|---|---|---|
| | | |
| | శ్రీ | |
| | | |

11 నుండి 22

N. B : మా అడ్రసు కొందరు సరిగా వ్రాయనందున M.O.లు తిరిగి వెళ్లచున్నవి.



పంచాంగ శ్రవణం

చిత్రం : సి. హెచ్. జయలక్ష్మి, గుంటూరు

సంగతి తెలిసో, తెలియదో ఆ దేవునే ఎరుక. నాగనికి మాత్రం తెలుసు. చిన్నప్పుడు మామూలు కాగితం అనుకుని వాడు, పదిహేనేండ్లు వచ్చిన తర్వాత తెలిసింది దాని విలువ. దాన్ని దొంగిలిద్దామన్న ఆలోచన కలిగినా మనసొప్పలేదు. తల్లి చిన్నప్పటి నుంచి ఒక్కసారైనా పచ్చనోటును చూడంది ఉండలేదని నాగనికి తెలుసు. ఆమెకు, పచ్చనోటుకు పెనవేసుకుపోయిన అనుబంధం వెనక ఆ కథ అతనికి తెలియదు. సామాన్యంగా ఆమెకు పచ్చనోటు తీసినప్పుడల్లా ఎవ్రటి ఆ దొర కౌగిలిలో ఒదిగిపోవడం గుర్తు వస్తుంది. ఆ క్షణాలు గుర్తు తెచ్చుకోవడం కోసమే రోజూ ఆ నోటు చూస్తుంది. తల్లంటే నాగనికి ఎక్కడలేని ప్రేమ కాబట్టి, ఆ నోటు భద్రంగా ఉండిపోయింది.

తాగుడు అలవాటు చేసుకోవడంతో సంపాదించిన డాంట్లో మూప్పాతిక వంతు దానికే ఖర్చయిపోతుంది. తల్లి, తండ్రి ఎన్నోసార్లు చెప్పి చూశారు కాని నాగడు అలవాటు మాత్రం మానలేదు.

ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ చెక్‌చేయడానికి వస్తాడని తెలిసి నాగడు రోజు పనిచేసే మిల్లు మూసివేశారు. తెలిసి ఉన్న మొత్తం ప్రదేశాలు తిరిగాడు ఎక్కడా పని దొరకలేదు నాగనికి. రోజు అలవాటులా కాళ్ళు సారాకొట్టువైపు దారితీశాయి. జేబులో చిల్లి గవ్వలేదు. చేసేదేం లేక ఇంటివైపు దారితీశాడు.

"ఏంరా, ఇయ్యాల్ల పని దొరకలేదా" అడిగింది అక్కమ్మ.

"మిల్ మూసేసిండ్రు, ఎక్కడ తిరిగినా పని దొరకలేదే, అమ్మా ఓ రూపాయుంటే ఇయ్యవే, రేపిస్తానే."

అక్కమ్మ నవ్వు ఆపుకోలేక పోయింది. "నా దగ్గర తీసుకొని మళ్ళీ బాకీ తీరుస్తావా, ఓచోడా, ఇప్పుడే రమణయ్య అయిదు రూపాయలు పని పడ్డయి అంటే ఇచ్చేసిన. నీకిప్పుడేం అవసరంరా, సారా కొట్లో పెట్టే దానికనే గద. తాగుడు మానుకోరా అని చెబితే ఇనవు, పయిసలు చేతిలో ఆడినప్పుడు తాగితివి, పయిసలు చిక్కనప్పుడు దొంగయిపోతావా నాగమ్మ ఇంటికి పోయెయ్యస్తు. బువ్వ చేసిపెట్టిన తిని పండుకో" అని వెళ్ళిపోయింది అక్కమ్మ.

చాపమీద పండుకొని ఎవరిదగ్గర అప్పు దొరుకుతుందా అని ఆలోచిస్తున్న నాగనికి ఒక్కసారిగా మెరుపులాంటి ఆలోచన వచ్చింది. దిగ్గున లేచి తల్లి పెట్టెలో పచ్చనోటు కోసం వెతికాడు. చీరలు దులుపుతూనే పచ్చనోటు రాలిపడింది. తల్లి అడిగితే "పనికిరాకుండా పోతుంది, మార్పిద్దామని తీసుకపోయిన" అని చెబుదామనుకున్నాడు. చెల్లని నోట్లు మార్పించే దుకాణం దగ్గరలోనే వుంది. మార్చితే ఎనభయి రూపాయలు వచ్చాయి. రెండు రూపాయల సారా తాగి గుడిసెదగ్గరకు వచ్చేవరకు ఆకాశం నల్లబడిపోయింది. తల్లితోటి ఏం తిట్లు పడవల్సి వస్తుందో అని గుడిసె తలుపు మెల్లగా తెరిచాడు.

గుడిసెలో అంతా చీకటిగా ఉంది. "అమ్మ ఇంకా రాలేదేవిటి" అనుకుంటూ దీపం వెలిగించాడు. తలకు ఏదో తగిలినట్లనిపించి పైకి చూశాడు. అతని శరీరం జలదరించిపోయి మత్తంతా దిగిపోయింది. బోరుమన్నాడు. "అమ్మా, నీవు ఉరిపోసుకో వలసిన అవసరమే వచ్చిందే. ఇటువంటి వంద రూపాయల నోట్లు నూరు కావాలన్నా తెచ్చిద్దును కదనే" ఏం చేయాలో తోచక తల్లి కాళ్ళు పట్టుకొని అలాగే ఏడ్చుకుంటూ నిలబడ్డాడు.

నాగన్న ఏడ్పువిని ప్రక్క గుడిసెలోని వాళ్ళంతా వచ్చారు, ఎలాగో తంటాలుపడి గుడిసె చూరునుంచి శవాన్ని కిందికి దించారు. అలాగే శవంమీద పడి ఏడుస్తున్న నాగడిని ఎవ్వరూ ఆపలేక పోయారు.

రెండు నెలల సంపాదనలో నూర్రూపాలు మిగిలించి పెద్దనోటుగా మార్చి తల్లి జ్ఞాపకార్థం ఉంచుకున్నాడు నాగన్న.

★